# పొదలో పక్షులు

ఎమ్.వి.వి. సత్యనారాయణ

కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ పరుగెత్తుతోంది. ఎక్స్‌ప్రెస్‌లో నేను కూడా విజయవాడ వైపు పరుగులు తీస్తూనే ఉన్నాను. చాలా కాలం తర్వాత విజయవాడ రావడం నా విషయంలో అపురూపం అయితే కావచ్చునే కాని...నాకు విజయవాడలో అపురూపమైన అరుదైన వ్యక్తి ఉందని తెలియడమే నిజమైన విచిత్ర సంఘటన!

తెలిసిన వెంటనే ఉత్తరం రాశాను. నేను ఆశించినట్టే సమాధానం కూడా వచ్చింది.

ఉమ విజయవాడ బదిలీ అయి నాలుగు సంవత్సరా లయిందట! నాకే ఆలస్యంగా తెలిసింది. నా కోసం ఆమె చాలా ప్రయత్నించిందట. నా కోసమో నా కివ్వవలసిన నాలుగు వేల రూపాయల కోసమో స్పష్టంగా రాయలేదు. మరో ఉత్తరంలో నయినా డబ్బు విషయం గురించి జమ ప్రస్తావిస్తుందని భంగపడ్డాను. అది వేరే సంగతి

ప్రస్తుతం ఉమను ఒక గృహిణిగా చూడాలని ఉత్సుకతతో విజయవాడ వెళ్తున్నాను.

ఉమ రైల్వే స్టేషన్‌కి వస్తానని ఉత్తరంలో రాసింది. ప్లాట్‌ఫాం మీద ట్రయిన్ ఆగగానే ఉమ ఏ మంటుందో ఊహించగలను!

ఔటర్ సిగ్నల్ వద్ద ఆగకుండానే కోరమాండల్ అయిదో నంబర్ ప్లాట్‌ఫాం వైపు ఉరుకులు పరుగులు తీసి ఆగింది. ప్లాట్‌ఫాం రద్దీగా ఉంది. నా కళ్ళు ఉమ కోసం కొద్ది నిముషాల సేపు వెతికాయి. జనసముద్రం మధ్య ఆమె ఎక్క డుందని వెతకడం!

లగేజ్‌తో ప్లాట్‌ఫాం మీద్ద దిగి కాస్త ఖాళీగా ఉన్నచోట నిలబడ్డాను.

"హాయ్...అబ్బ..."

వెనక్కి తిరిగాను. నా ఎదురుగా లావుపాటి యువతి. గొంతు మాత్రం ఉమది!

"చాలు ఉమా! గుర్తుపట్టాను...!" నవ్వాను.

"గుర్తుపట్టావో, లేదో అనుకున్నాను" అంది ఆమె.

"నువ్వు చాలా మారిపోయావు."

"వూఁ అబ్బ..."

"ఆగాగు. నువు అనబోయే డైలాగ్ చెబుతాను!"

ఉమ మొహం ఎర్రగా అయింది.

"నువ్వు వుడుక్కో నంటేనే-"

"వూహూఁ!"

"అబ్బ...వినుగేస్తుం దనుకో! కోరమాండల్ పావుగంట లే టేమిటి! అబ్బ...ఈ విజయవాడ ప్లాట్‌ఫాం మీద వెయిట్ చేయాలంటే ఎంత విసుగో!"

ఉమ కళ్ళు పెద్ద వయాయి. లావెక్కడంవల్ల కాస్త ఎర్రబడింది. ఆమె చెక్కిళ్ళు సిగ్గుతో కాబోలు మరింత ఎర్రబడ్డాయి. ముక్కుపుటాలు కదిపి చిరుకోపం ప్రదర్శించింది.

"నీవు ఇంకా మర్చిపోలేదా...!" అంది.


"మర్చిపోయాను కాని...నువ్వు గు ర్తొచ్చి అంతా గుర్తు వచ్చేసింది!"

"అబ్బ...విసుగ్గా ఉంది. బయటికి వెళ్ళిపోదామా..." అని ఉమ వక్కకు తిరిగి, "అరరే...మిమ్మల్ని పరిచయం చేయనే లేదు కదూ, వీరు మా హజ్బెండ్. పేరు నీకు తెలును కదూ!" అంది.

"గ్లాడ్ టు మీట్ యూ..." చెయ్యి చాపాను.

శేషగిరి నవ్వు కొని తెచ్చుకుని, "ది సేమ్ విత్ యూ!" అన్నాడు.

"పదండి. వెళ్దామా...ఇక్కడే వెయిట్ చేయాలంటే విసుగ్గా ఉంది!"




లగేజ్ అందుకోబోయాడు శేషగిరి. నేను పడనివ్వలేదు. మొత్తం మీద ఉమ కలగజేసుకుని భర్త చేత లగేజ్ మోయించింది. నాకు చాలా బాధ కలిగింది. నా ఉద్యోగంలో నేను పెద్ద అధికారంలో ఉండే ఉండ నిచ్చింది ఆమె. ఆ హోదా, ఆ మన్ననా నా క్రింది ఉద్యోగులు స్వచ్ఛందంగా ఇవ్వవలసింది! అంతే కాని స్నేహం పెరగవలసిన శేషగిరి వద్ద మాత్రం కాదు! మధ్య మధ్య ఆయన వద్ద లగేజ్ లాక్కోవాలని విఫల యత్నం చేశాను. సాధ్యపడలేదు.

టాక్సీ ఏర్పాటుచేసుకుని ఇల్లు చేరుకున్నాము.

తమ ఆఫీసర్ ఒప్పుకోడని చెప్పి శేషగిరి మధ్యలో దిగిపోయాడు.

"భోజనానికి వస్తారు కదూ!" అడిగాను.

ఉమ కలగజేసుకుంది. "ఎక్కడో తినేస్తారు! ఇప్పటికే ఆలస్య మయింది కదూ!"

శేషగిరి తల ఊపాడు. నాకు జాలి వేసింది. అతనికి ఇంటికి రావాలని ఉన్నప్పటికీ ఉమ అతడిని దారి మళ్ళించింది. అతన్ని తన అభిప్రాయం చెప్పనివ్వ దేం ఉమ!

టాక్సీ లోంచి సామాన్లు ఇంట్లో ఉంచగానే ఆ మాటే అడిగాను.

"ఆయనకి తోచి చావదు! అన్నీ నేనే చెప్పుకోవాలి!" అంది ఉమ.

ఉమ ఎప్పుడూ అంతే! తన మాటే నెగ్గాలి.

స్నానం చేసి కూర్చున్నాను. నా ముందు ఫోటో ఆల్బం ఉంచింది. తరువాత టిఫిన్ తీసుకువచ్చి పెట్టింది. భోజనం చేసే సమయం కదా, ఇప్పు డెందుకు టిఫిన్! అయినా ఉమ బలవంతపెట్టింది. భోజనం దగ్గర కూడా ఆమె ఇష్టమే చెల్లుబా టయింది. ఆదరువులు రుచీ పచీ లేవు. అయినా సరే వక్క కుర్చీలో చేరి నా కంచంలోకి కొసరి కొసరి వడ్డించింది.

భోజనం పూర్తయాక కూడా నాకు విశ్రాంతి దక్కనివ్వలేదు.

ఫోటో ఆల్బమ్ చూపించి నాకు తెలియనివాళ్ళూ, ఆ ఫోటోల్లో ఇరుక్కుపోయినవాళ్ళూ ఎవ రెవరో వివరించి చెప్పింది. ఆమె తరవు బంధువు లెవరో, శేషగిరి తరవు బంధువు లెవరో నా కామె ఆరాటంగా చెప్పే కొద్దీ గందరగోళంగా తయారయింది.

ఆవులించి నేను నిద్రకు పడేవరకూ ఆమె సతాయింపు నిర్విఘ్నంగా కొనసాగింది. మూడు గంటలవేళ శేషగిరి స్కూటర్ మీద వచ్చాడు.

"నా కెంత విసుగ్గా ఉంటుందో-ఈయన పరాయివాళ్ళ స్కూటర్లు ఎరువు పుచ్చుకుంటారు!" అంది ఉమ.

శేషగిరి బిక్కమొహం పెట్టాడు. నా దగ్గర కూడా అతడి గురించి తేలిపోవడం ఉమకి ఇబ్బందికరంగా ఉంది. అయినా ఆమెలో పెల్లుబుకుతున్న విసుగు తనను తాను అదుపులో పెట్టుకోలేకుండా బలహీనపరుస్తోంది.

ఉమ మొహంలో భావాలు స్పష్టంగా చదవగల్గుతున్నాను.

శేషగిరి ఇంటికి వచ్చిన సంగతి ఆలస్యంగా తెలుసుకుంది ఉమ.

ఇంట్లోకి దినుసులూ, కూరగాయలూ ఏం కావాలో తెలుసుకోవడానికి వచ్చాడు శేషగిరి. వాళ్ళ ఆఫీసర్‌గారి పని మీద జీవు ఎటూ మార్కెట్‌కి వెళ్తోందిట!

ఉమ పశ్చాత్తాప పడలేదు. తన ప్రవర్తన తనకే

వినుగ్గా ఉంటోందని మాత్రం అంది.

ఉమ వద్ద జాబితా డిక్టేషన్ తీసుకుని వెళ్ళిపోయాడు శేషగిరి.

"నీ కింకా వినుగు తగ్గలేదా!" అడిగాను కాఫీ తాగుతూ.

ఉమ వికారంగా చూచింది. పిల్లలు ఇంకా స్కూలు నుండి రాలేదు. వాళ్ళు వచ్చాక ఎటయినా వాళ్ళ నందరినీ కలిపి బయటికి తీసుకువెళ్ళాలని ఉంది నాకు.

"వినుగు తగ్గలేదా అని కదూ అడుగుతున్నావు! ఎలా తగ్గుతుంది ఇలాంటి మగవాడ్ని కట్టుకున్న తర్వాత... అబ్బ... ఒక్క విషయం కూడా సొంతంగా ఆలోచించడం రాదనుకో, అన్నీ నేనే దగ్గ రుండి చెప్పుకోవాలి! ఉదాహరణకి ఎరుపు తెచ్చుకున్న స్కూటర్ మనకి పనికిరాదు అంటాను నేను. ఆయన మాట్లాడరు. చేయదల్చుకున్న ప నేమిటో మౌనంగా చేసి ఫలితం కోసం చూస్తూంటారు. స్కూటర్‌కి ఎక్కడయినా ప్రమాదం అయిందనుకో...!"

"ప్రమాద మంటూ జరిగితే సొంత స్కూటరయినా తప్పదు కదా!"

నా మాటను గాలికి వదలివేసింది ఉమ.

"మా నాన్నగారు స్కూటర్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. ఈయనకి ఆయన వద్ద స్కూటర్ తీసుకోవడం నామోషీ...పండగకి అత్త రింటికి వచ్చిన పెద్దమనిషి తన కేం కావాలో చెప్పుకోవచ్చు కదా!"

నాకు నవ్వు రాబోయి ఆగింది. ఉమ వాళ్ళ నాన్నగారు తిరుమలరావు. ఆయన ఒకప్పుడు దేశభక్తి అంటూ రకరకాల ఉద్యమాలలో తిరిగి గత అసెంబ్లీ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి చేయి కాల్చుకున్నాడు.

ఎన్నికలకు ముందు నా దగ్గరికి వచ్చాడు.

వాళ్ళ అమ్మాయి ఉమకీ, నాకూ మధ్య స్నేహం ఉందన్న సంగతి బాగా జీర్ణించుకున్నది ఆయనే! నేనూ కాదూ, ఉమా కాదూ...క్రమంగా అర్థమవుతోంది నాకు!

"ఉమ దగ్గర నుండి వస్తున్నాను బాబూ!" అన్నాడు తిరుమలరావుగారు.


"అలాగా...బాగున్నాదా మీ అమ్మాయి..." అనడిగాను.

ఆయన తల ఊపాడు. ఉమ గురించి ఇంకా వివరాలు అడుగుదా మనుకునే లోగా ఆయన సొంత గోడు విప్పి నా ముందు పరిచాడు. స్నేహితు లంత కలిసి ఆయనను ఎన్నికల గోదాములో దించేశారట! ఉన్న డ బ్బంతా ఖర్చయిపోయిందట! నా దగ్గ రేమయినా ఉంటే సర్దుబాటు చేయమన్నాడు.

పదా! పాతికా! ఎన్నికల ఖర్చుకు సర్దుబాటు చేయగలిగేటంత పులిసిపోయి ఉన్నవాడిని కాదు నేను. ఉన్నప్పటికీ డబ్బుకు సంబంధించిన లావాదేవీలకు చాలావరకూ స్వస్తి చెప్పాను. మాట వరసకి చెప్పుకోవాలంటే వాళ్ళ అమ్మాయి ఉమ వద్దే నా డబ్బు ఇరుక్కుపోయింది. ఎక్కడ ఉందీ తెలియదు. నా అడ్రస్ పెర్మనెంట్ కాబట్టి నా అడ్రస్ కయినా పంపదు. ఉమ అడ్రస్ తిరుమలరావుగారి దగ్గర తీసుకోవాలి.

నా దగ్గర డబ్బు లేని సంగతి ఒప్పేసుకున్నాను.

"పోనీ ఒక్క అయిదు వేలు..." అన్నాడాయన, రూపాయిలను పైన లన్నంత తేలికగా ధ్వనిస్తూ.




"సారీ సర్!"

"ఒక్క నాలుగువేలు..."

"ఊహూఁ! ఉండి ఉంటే నేను అడిగించుకోను సర్!"

"రెండు వేల ఐదు వందలు. కాదనవద్దు బాబూ... పెద్దవాడిని...!"

గొప్ప ఇరకాటంలో పడిపోయాను. నా దగ్గర డబ్బు లేదంటే ఆయన నమ్మడంలేదు. ఎలా నమ్మించగలను! బాంక్ బాలన్స్ చూపించాను. ఇటువంటి ట్రిక్కు లన్నీ మామూలుగా తనకి తెలిసినవే నన్నట్టు తల ఊపాడు. తల ఊపుతూ చప్పరించాడు-నా మాటలు చప్పగా ఉన్నట్టు!

నాకు చర్రున కోపం ముంచుకొచ్చింది. ఆయన ఉద్దేశం ఏమిటి? నా దగ్గర ఎప్పుడు కావాలంటే అప్పుడు డబ్బు ఉంటుందని ఆయనకి ఎవరో చెప్పినట్టూ, నేను ఆ నమ్మకాన్ని వమ్ము చేసినట్టూ మాట్లాడుతున్నాడు.

చటుక్కున చేతులు పట్టుకున్నాడు. ఎక్కడయినా అప్పయినా ఇప్పించ మంటాడు. నూటికయి దయినా నరే, ఆ రయినా నరే వడ్డీ కడదా మంటాడు. ఆ లెక్కన ఆయన అయిదు వేల రూపాయలే [పైసలు కాదు] అప్పు తీసుకుంటాడట!

నన్ను వడ్డీ మనిషిగా జమ కట్టుకున్నా డాయన. నాది అపోహే కావచ్చు...అయినా అసెంబ్లీ ఎన్నికలలో నిలబడినవాడికి అయిదు వేల రూపాయిలు వడ్డీకి పుట్టే పరపతి లేనపుడు ఇక ఎన్నికలలో మాత్రం ఓ ట్లేం పడతాయి?

మనసులోనే చీదరించుకున్నాను.

వడ్డీకి ఇప్పిస్తే మాత్రం ఆయన ఈ ఊళ్ళో ఉంటాడా, పాడా! ఈయనది గుంటూరు. మాది విశాఖపట్నం. వడ్డీ నేను కట్టుకోవాలి! ఆయన దొరకడు కదా!

నేను నిర్మొహమాటంగా చెప్పేశాను. వడ్డీకి ఇప్పించి సమస్యలో ఇరుక్కుపోయే పరిస్థితి లేదని! రేపు ఎన్నికలలో ఏమైనా అయిపోతే నేను నిలువునా...

"మీరు ఇలా దగా చేస్తా రనుకోలేదు" అనేశాడు మున లాయన.

నేను పడ్డాను. మాటకి మాట తెగులు. ఆ మాత్రం నింద వేస్తే నన్ను చప్పున వదలిపెట్టడానికి దారి పడినట్టే కదా!

"మీ దగ్గరకు వెళ్ళమని మా అమ్మాయే చెప్పింది!" చివరి అస్త్రం!

ఉమ పట్ల నా స్నేహాన్ని అయిదు వేల రూపాయల కాష్‌గా మార్చుకోవడం ఇదే! పండ్ల బిగువున ఆవేశాన్ని తొక్కిపెట్టాను. మాట్లాడకుండా ఊరకుండిపోయాను.

"ఔరా ద్రోహీ!" అన్నట్టు కోంగా చూశాడు తిరుమలరావుగారు.

నేను చలించ దల్చుకోలేదు. నా చలనం విలువ అయిదు వేల రూపాయిలూ ప్లస్ నెల నెలా అయిదు చొప్పున లెక్క వేసుకున్నా రెండు వందల యాభై రూపాయిలు వడ్డీ!

మూడేళ్ళ క్రితం అదే చివరిసారి ఆయనతో మాట్లాడటం!

తరువాత గుంటూర్‌లో ఆయన ప్లేట్ ఫిరాయించి ఎవరి తరపునో ప్రచారానికి దిగడం. తనకు పడతా యనుకున్న సొంత కులస్థుల వోట్లు వాళ్ళకి వెయ్యించడం లాంటి బినామీ సర్దుబాట్లతో చావకుండా ప్రాణం బచాయించుకున్నాడు.

ఎన్నికల అప్పులు అలాగే మిగిలిపోయాయి.

నాకు ఈ మధ్య ఉమ చిరునామా ఇచ్చిన పెద్దమనిషి వల్ల ఇదంతా తెలిసింది. అంతటి చరిత్ర కలిగిన తిరుమలరావుగారు తన అల్లుడికి స్కూటర్ కొనిపెడతాడా! నోరు తెరచి అడిగితే మాత్రం ఆయన జేబు తెరిచి ఇవ్వగలగ వద్దా!

"ఏమి టాలోచిస్తున్నావు!" అడిగింది ఉమ.

తిరుమలరావుగారి గురించి ఆలోచనలు నాలో ముప్పిరి గొంటున్నాయి.

"అసెంబ్లీ ఎన్నికలకు ముందు నా దగ్గరికి వచ్చారు!" అన్నాను.

ఎవరు వచ్చారో నేను ప్రస్తావించకుండానే ఉమకి అర్థమైపోయింది.

"నేనే పంపించాను!" అంది.

"చెప్పారు!"


"అందినట్టు ఒక్క ముక్క రాస్తే ఏం!"

"ఏమి టందినట్టు! మీ నాన్నగారు భద్రంగా నా చేతి కందినట్టా!"

"నాన్నగారి కేం! ప్రపంచ మంతా తిరిగి రాగలరు- ఫిలియాస్ ఫాగ్‌లాగా! నీకు ఇవ్వమని రెండు వేలు నాన్నగారి చేతి కిచ్చి పంపించాను"

నాకు మతి పోయింది. తిరుమలరావుగారు నాకు రెండు వేలు ఇవ్వవలసింది పోయి ఆయనే తిరిగి నన్ను అయిదు వే లడిగారు! ఎంత ద్రోహం! నాకు ఆయన మనస్తత్వం చచ్చినా అంతుపట్ట దేమో...

"ఏం, ఇవ్వలేదా?" అడిగింది. ఉమ. ✱



ఏమిటి చెప్పడం! నా కింకా పూర్తిగా జీర్ణం కావడం లేనిదే!

"నన్ను అయిదు వేలు అడిగారు" అన్నాను.

"ఇచ్చావా! ఛ ఛ... నాకు ఆయన ఇలా ప్రవర్తించడం ఎంత వినుగ్గా ఉంటుందో తెలుసా! అసెంబ్లీ ఎన్నికలలో నిలబడడానికి మనం తూగుతామా, తూగమా అని కూడా లేదు ఈయనకి! ఎవరో నిలబడిపొమ్మంటే నిలబడిపోవడమేనా! ఎకరం 'పొలం అమ్మేశారు తెలుసా! నా పెళ్ళి కని ఖర్చుపెడదా మనుకున్నది! నాకు దక్కినా పోయేది!"

ఎందుకు దక్కించుకోలేకపోయిందో అడగా లనుకున్నాను. సరికొత్త పురాణం వినవలసి వస్తుందేమో నని ఆగిపోయాను.

"చెల్లెలి పెళ్ళికి ఇల్లు అమ్మేస్తా నన్నారు. నీకు తెలుసు కదా! గుంటూరులో మాకో పాత ఇల్లు ఉంది. మహా వస్తే పాతిక వేలు వస్తాయి. కట్నం అరవై వేలు! ఎంత వినుగ్గా ఉంటుందో తెలుసా ఒకసారి. అరవై వేలు కట్నం అంటే మాటలా! పెళ్ళి ఖర్చు లో నలభై వేలు! చాలా బాగుంది! అక్కడికి చెల్లెలి పెళ్ళికి లక్ష రూపాయి లన్నమాట! ఎందు కంత దండుగ! ఉన్నంతలో మనకి సరిపడా సంబంధం చూచుకోవచ్చు కదా!"

మౌనంగా వింటున్నాను.

ఈ ప్రపంచంలో చాలా మంది 'ఉమ'లను చూశా న్నేను ! అందరికీ కూడా తమ బాధలే ప్రపంచం బాధలు ! నా బాధ నే నింతవరకూ ఆమెకు చెప్పుకోలేదు. ఆమె చివరికి దొరక్క దొరక్క విజయవాడలో దొరికింది. ఆమె నాకు ఇవ్వవలసిన నాలుగు వేలూ యిస్తే నా కథల పుస్తకం ఒకటి అచ్చు వేయించుకోవాలని చూస్తున్నాను. ప్రచురణ కర్తలు ఎవరి కథలూ వారి డబ్బుతో ప్రచురించడం లేదు.

ప్రస్తుతం గిరాకీ థ్రిల్లింగ్ నవలలకు !

సాయంకాలం శేషగిరి వచ్చే వరకూ ఒకటే నస పెట్టేసింది ఉమ.

మోపెడు గాడిద బరువుతో వచ్చాడు శేషగిరి. ఇంట్లోకి కావలసిన ఆదరువులు ! టి.వి. చూస్తుంటే నా ప్రక్కకు వచ్చి చతికిల పడ్డాడు. అతడు వచ్చిన పది నిముషాలకు పిల్లలూ స్కూలు నుండి వచ్చారు. క్రేష్ సెంటర్స్ నుండి ఆరు గంటలకు పంపుతారట పిల్లలను. ఒక బాబూ, ఒక పాపా. నాలుగేళ్ళూ, మూడేళ్ళూ వయసులు !

వాళ్ళకోసం మా ఆవిడ పాక్ చేసి ఇచ్చిన బహుమతి పాకెట్లు అందించాను. పిల్లలు సంతోషించారు. శేషగిరి 'ఎందుకు తెచ్చారంటూ మొహమాటపడిపోయి తాను వంటింట్లోకి వెళ్ళిపోయాడు. పిల్లలను ముద్దు చేస్తూన్నాను.

"అబ్బ... ఎంత వినుగో... వీళ్ళు బట్టలయినా మార్చుకోకుండా టి.వి.ముందు సెటిలయిపోతారు ఎలా వీళ్ళతో..." అరుస్తోంది ఉమ.

"హుష్... మీ ఫ్రెండ్ వాళ్ళను అడిస్తోంటే...." గుసగుసలు ! ఆ గుగుసలు శేషగిరివి ! పిల్లలు ఉమ బహుమతులు పట్టుకుని తల్లి వైపు పరుగెత్తారు.

అరగంట పోయాక ఉమ వచ్చింది. శేషగిరి వంటింట్లోనే కాబోలు ఉండిపోయాడు. ఉమ చెమటలు కక్కుతోంది. చెయ్యి కాల్చుకున్నట్టుంది. పైపూత మందు అప్లయ్ చేసింది.

"అబ్బ... ఎంత వినుగ్గా వుంటుందో... గాస్ స్టౌ కాదు కాని.. సరిగ్గా అంటుకుని చావదు ! అక్కడికీ ఎలక్ట్రానిక్ లైటర్ ! ఏం లాభం !"

విచిత్రంగా చూశాను. గాస్ అంటుకోదు ! ఉమాదేవి మహత్మ్యం అయి ఉండాలి ! ఉమకి ఇక వినుగులేని వ్యవహారం ఎక్కడ ! ఈవిడకు వినుగు ఒక్కటేనా తెలిసింది !

టీ.వీ.లో తెలుగు హింసా కార్యక్రమం ప్రారంభమయింది. సీరియల్ నాటకమట ! ఆదర్శాలు చెప్పించి వచ్చీ రానీ పేరాపేరాల డైలాగులతో చాలా పూర్ టేకింగ్‌తో ప్రేక్షకుల సహనాన్ని కూడా నమిలి మింగేస్తున్నారు నిర్వాహకులు !

కృష్ణ మీది గాలి పీల్చుకోవా లనిపిస్తోంది. అంతా టీ.వి. మహిమ !

బయటికి కదలబోయాను. శేషగిరి వంటింట్లోనే ఉండిపోయాడు. ఎంతకూ రాడు. ఏం చేస్తున్నా డక్కడ? నా ఊహ పసిగట్టినట్టుంది ఉమ. వినుక్కుంటూ వంటింట్లోకి వెళ్ళింది. అక్కడి నుండే అరిచాడు శేషగిరి-

"ఒక పావు గంటలో బయల్దేరదామండి !" అని.

టీ.వీ. కట్టేసి మనశ్శాంతి కొని తెచ్చుకున్నాను. పావుగంట తర్వాత శేషగిరితో కలసి బారేజ్‌వైపు బయల్దేరాను. కృష్ణ గాలిలో వడీ, వేగమూ జత కలిసి పోయాయి. అందుకే కృష్ణా, గుంటూర్ జిల్లాల ప్రజలకు అంత దూకుడు !

ఒక పెద్ద మనిషి మా దగ్గరగా కారాపాడు.

శేషగిరి ఇబ్బందిగా చూశాడు. ఆ పెద్దమనిషిని అక్కడ ఎదురవడం ఇష్టం లేనట్టుంది అతడి వాలకం ! నా వైపూ అదే చూపులో కొంత శాతం ప్రసరింప చేశాడు. నేను రెం డడుగులు ముందుకు నడిచి రెయిలింగ్ వద్ద నిలబడి కృష్ణ నీళ్ళలోకి చూస్తున్నాను.

వాళ్ళ మాటలను నావైపు గాలి విసరి కొడుతోంది. వినక తప్పడం లేదు.

"ఏమిటి సార్ ! కనిపించడంలేదు. అసలు మీ మామయ్య గారు బట్టలు తీసుకు వెళ్ళి ఎంతకాలమయింది సార్ ! ఇంకా ఎంతకాలం సార్ ! రెండేళ్ళయింది. మూడువేల ఏడువందల రూపాయల బట్టలూ, చేబదులు నాలుగు వేల రూపాయలూ మీ వద్ద బ్లాక్ అయిపోతే..." అడుగుతున్నా డా పెద్దమనిషి.

శేషగిరిలో అదే ఇబ్బంది చూపు...

"అసలు మీ రెందుకు ఒప్పుకోవాలండీ... తీర్చేస్తానని... ఆయన కూతురి పెళ్ళిని ఆయన ఘనంగా చేసుకోవడం ఏమిటి? మీరు అప్పు ఇప్పించడమే కాకుండా తీర్చేస్తానని మధ్యలో ఇరుక్కు పోవడం ఏమిటి? అస లేమైనా అర్థంపర్థం వున్నాయా? '

"సారీ.. తీర్చేస్తానన్నాను కదండీ.. అవతల మా స్నేహితు లున్నారు..."

"ఉంటే ఉండనివ్వండి... మీరు చేసే పనికి ఆయనయినా తప్పు అని పేరు పెడితేచాలు..." శేషగిరి అదృష్టం బాగుండి ఆయన వెళ్ళిపోయాడు.

శేషగిరి నా వైపు వచ్చాడు. నా మొహంలో మారిన రంగులు అతడు గమనించినట్టున్నాడు.

"మా మామగారి బట్టల బాకీ..." చెప్పబోయాడు.

"ఆయన ఇవ్వకపోతే మీరేం చేస్తారు !" అన్నాను సముదాయింపుగా.

శేషగిరి మొహం మాడ్చుకున్నాడు. "ఆయనేం ఇవ్వగలడు ! నేనే తీర్చుకోవాలి. !"

ఇద్దరమూ ముందుకు నడిచాం. "మీరే ఎందుకు ఇవ్వాలి ?" అడిగాను.

"నా వాటాకి పదివేలు వేశారు. మిగతా వార బంగారం కొన్నాను. !"

పాపం శేషగిరి ! ఇతని వ్యవహారమంతా 'రివర్స్ గేర్' లాగా వుంది. అల్లుడు ఎదురేసి మామగారి ఖర్చు వెచ్చాలు భరించడం ఏమిటి ! మామగారు అడుక్కు తింటున్నాడా అంటే లేదు... ఒక చిన్న ఇంటిని మెయిన్‌టెయిన్ చేస్తున్నట్టు కూడా గతంలో ఉమ చెప్పింది.

"అబ్బ... ఎంత వినుగ్గా వుంటుందో తెలుసా... ఈ వయసులో ఈయనకి మరో ఆడది కావలసి వచ్చిందంటే... ఎంత ఘోరం... దానికి అన్నీ ఇక్కడి నుండే పట్టుకు వెళ్ళడం..."

రివర్స్ గేర్ విషయం ఆ రాత్రి స్పష్టంగా అర్థమైపోయింది నాకు !

బయట ఏం జరిగినా చెప్పేస్తాడు కాబోలు శేషగిరి- బట్టల షాహుకారి సంగతి వినగానే ఇంతెత్తున ఎగిరిపడింది ఉమ.

"అబ్బ... ఎంత వినుగ్గా ఉంటుందో మీ వ్యవహారం. అంతంత అప్పులు చేయడానికి మా నాన్నగారికి లేకపోతే తీర్చడానికి మీరెలా ఒప్పుకున్నారండీ... వినుగు... ఎంత వినుగ్గా... ఉంటుందండీ... !"

పరాయి వాడిని ఉన్నానని కూడా ఆ భార్యాభర్తలు తమ కోపతాపాలు కంట్రోల్ చేసుకోవడం లేదు.

"కేవలం... నీకోసం... ఇదంతా ఒప్పుకోవలసి వచ్చింది."

"నా కోసమా... మీరలా అంటే నా కెంత వినుగ్గా ఉంటుందో తెలుసా... !"

"నీకు వినుగ్గా వున్నా లేక పోయినా ఇదంతా అక్షర సత్యం... నా వాటాకి పది వేల రూపాయలు పెళ్లి ఖర్చు వేసినపుడు నీ కోసం భరించక ఏం చేయను !"

'హౌరా... మరీ ఇంత నిర్మొహమాటంగా మాట్లాడేస్తారా !' అన్నట్టు చూచి ఉమ, "నా ఒళ్ళో ఏమైనా పోశారా... నా చెల్లెలు కట్నమూ ఎత్తుకు పోయింది. లాంఛనాలూ సరే సరి... ఇప్పుడు పది వేల రూపాయలు బాకీ... ఇదంతా తల్చుకుంటే ఎంత వినుగ్గా..." అంది. ఈ మాట లంటూన్నప్పుడు దుఃఖాతిశయంతో కాబోలు ఆమె గొంతు కీచుమంది.

ఇక భర్తతో వాగడం తన వల్ల కాదన్నట్టు నా దగ్గరకు వచ్చి కూర్చుంది.

"నువ్వూ ఇలాగే భరిస్తావా మీ మామగారి ఖర్చు' " అడిగింది ఉమ.

"దిక్కూ మొక్కూ లేకుండా అల్లల్లాడుతుంటే భరించాలి. చిన్న ఇంటిని మెయిన్‌టెయిన్ చేసుకునే వాడికి ఎందుకు భరించాలి?!" అన్నాను.


ఉమ మొహం వాడిపోయింది. నేరుగా వాళ్ళ నాన్నగారి మీదే దాడి చేయగలనని ఆమె ఊహించలేదు. మొగుణ్ణి మరీ నతాయించి ఉమ నా దృష్టిలో పల్చబడిపోయింది. చెప్పకేం ! శేషగిరిని అటు తిరుమలరావూ, ఇటు ఉమా కలిసి నతాయిస్తున్నారు పాపం ! ఉమతో అనేశాను.

"నువు కూడా అలా అంటే నా కెంత వినుగ్గా ఉంటుందో తెలుసా ... !" అంది ఉమ.

ఆ రాత్రికి ఇక మా మధ్య సంభాషణలు రద్దు ! నాకు నిద్రించే హక్కు రద్దయినట్టుగా !

తెల్లవారు ఝామున మాగన్నుగా నిద్ర పట్టబోతూంది. వంటింట్లో మిక్సీ పని చేస్తో నా నిద్రకు ఆటంకమైపోయింది. అంత తెల్లవారు

# వ్యాయామం క్రీడలు



టెన్నిస్ క్రీడలో జాతీయ, అంతర్జాతీయ ఖ్యాతి నార్జించిన స్వర్గీయ నల్లంరెడ్డి కృష్ణస్వామి 3 అక్టోబరు, 1905వ తేదీ జన్మించారు. కాకినాడ, రాజమండ్రి కళాశాలల్లో చదువుకునే రోజుల్లో టెన్నిస్ క్రీడ ప్రారంభించారు. వీరు మంచి ఫుట్‌బాల్ క్రీడాకారులు కూడా. 1929లో దక్షిణ భారత ఛాంపియన్లను చాలామందిని ఓడించి ప్రముఖ ఆటగానిగా ప్రశంస లందుకున్నారు. మద్రాసు న్యాయ కళాశాలలో విద్య నభ్యసించే సంవత్సరాలలో మద్రాసు విశ్వవిద్యాలయ టెన్నిస్ జట్టుకు నాయకత్వం వహించి, లక్నోలో జరిగిన అఖిల భారత విశ్వవిద్యాలయ పోటీల్లో ఛాంపియన్‌షిప్ సాధించారు. అంతర్రాష్ట్ర పోటీలలో చెన్నపట్నం జట్టులో పాల్గొన్నారు. న్యాయ కళాశాలలో విద్యానంతరం పిఠాపురం మహారాజా వారికి ఆంతరంగిక కార్యదర్శిగా పని చేస్తూ 1930 నుండి 1940 వరకు భారతదేశంలో జరిగిన అనేక టెన్నిస్ పోటీలలో ఘనవిజయాలు సాధించారు. భారత జట్టు ప్రతినిధిగా ఫ్రెంచ్, బ్రిటిష్, జపాన్, ఇటాలియన్, యుగోస్లావియా జట్లతో జరిగిన పోటీల్లో పాల్గొన్నారు. 1935, 36 సంవత్సరాలు సింహళం సింగిల్సు పోటీల్లో ఛాంపియన్ షిప్ సాధించారు. ఈ ఛాంపియన్ షిప్‌లను గెలుచుకున్న మొదటి భారతీయుడు వీరే. 1935, 36 సంవత్సరాలు సింహళం, తూర్పు ఆఫ్రికాలలో పర్యటించిన భారత టెన్నిస్ జట్ల నాయకులు. పెద్ద పెద్ద పోటీల నుండి విరమించిన తరువాత భారత టెన్నిస్ సంఘ కార్యదర్శిగా చాలా సంవత్సరాలు సేవ చేసి, దేశంలో అనేక శిక్షణ ప్రణాళికలను ఆచరణలో పెట్టారు. వీరి సోదరులు కూడా ప్రముఖ క్రీడాకారులే. శ్రీ కృష్ణసామి 78 సంవత్సరాల వయస్సులో స్వర్గస్థులైనారు.

ఏకా

ఝామున ఎవరు మిక్సీకి పని కల్పించింది !

ఉమతో మాట్లాడాలనిపించింది. కళ్ళు నలుపుకొంటూ అటు వెళ్ళాను.

పిండి రుబ్బుతోంది మిక్సీ. రుబ్బించేది ఉమ కాదు ! శేషగిరి !

నన్ను చూచి సిగ్గు పడిపోయాడు. పాపం మానవుడు ! ఉమ ఇంకా నిద్ర మంచం మీద ఉంది. పాపం నా కోసం- నాకు టిఫిన్ పెట్టడం కోసం భర్తకి పని కల్పించింది ఉమ.

శేషగిరి జవాబు నాకు నా ఊహ తప్పని నిరూపించింది.

తిరుమలరావు వస్తున్నాడట. ఆయనకి ప్రత్యేక మర్యాదలు కల్పించాలట. అయితే కూతురు శ్రమపడవచ్చు కదా. అల్లుడి కెందుకు శ్రమ?

నాకు గుండె ఝల్లు మంది. తిరుమలరావును ఇక్కడ ఎదుర్కోలేను. నిజాని కతడే నన్ను దగా చేశాడు. అతడు తన కూతురినే వంచించాడు. నాకు ఆమె రెండువేలు ఇచ్చి రమ్మని పంపిస్తే రెండు వేలూ ఇవ్వలేదు సరి కదా, తిరిగి నన్ను అయిదువేలు ఇప్పించమని నతాయించాడు. ఎంత ఘోరంగా వుంది పరిస్థితి !

కూతురు ఎటూ ఇప్పుడు వూరుకోదు. తండ్రయేదీ చూడదు. కొడుకయేదీ చూడదు. నా ఎదుట తిరుమలరావును పెట్టి దులిపేసి ఉతుకుడు ప్రారంభిస్తుంది. తిరుమలరావు ఆ పరిస్థితిని ఎదుర్కోవడం నేను చూస్తూ ఊరుకోలేను.

అవతల ఉమ నయినా మందలించి నాలుగు వేల రూపాయలూ వదిలేసుకో గలగాలి. లేదా ఇవతల నేనేదో ద్రోహం చేసినట్టు చూచే తిరుమలరావు దృష్టుల నయినా భరించగలగాలి.

అదే పోయిన డబ్బు పోతే పోయింది. మనశ్శాంతిని ఎక్కడ పోగొట్టుకోగలను !

"ఏమిటలా వుండిపోయారు? వంట చేసి పెట్టే మగవాడిని ఇంతవరకూ చూచి ఉండరు. ! అందుకే మతి పోగొట్టుకుని అలా ఉండిపోయారు" అన్నాడు శేషగిరి.

కాదన్నట్టు తలూపుతూ ఏమీ మాట్లాడకుండా కాలకృత్యాలకు తయారయాను.

ఉదయం ఏడయితే కాని లేవలేదు ఉమ. పిల్లలకు స్నానాలు చేయించడం, బట్టలు తొడిగి క్రెష్ సెంటర్‌కి తయారు చేయడం - అంతా శేషగిరి పనే !

ఉమ లేచేటప్పటికి నేను తయారైపోయాను.

"అదేమిటి సర్దుకుంటున్నావు ?" అడిగింది ఉమ.

"బయల్దేరతాను. ఇంకా హైదరాబాద్ వెళ్ళాలి " అన్నాను.

"నిన్నటి నుండీ చెప్పలేదు. ఇప్పటికిప్పుడు హైదరాబాద్ ప్రయాణం ఎక్కడి నుండి వచ్చింది. ఈ రోజుకి ఉండిపో ! నాన్నగారు కూడా వస్తున్నారు" అంది ఉమ.

"ఫరవాలేదులే... తరవాత ఎప్పుడయినా కలుస్తాను. వెళ్ళనివ్వు. " అన్నాను.

నాకు కంగారుగా ఉంది. గుంటూరు నుండి ఆయనకు విజయవాడ దిగబడటం ఎంతసేపు ? ఏ క్షణంలో నయినా దిగబడవచ్చు.

"అలా కాదు. నా వద్ద రెండు వేలున్నాయి. పంటలు అమ్మిన సొమ్ము. అదే మక్తా సొమ్ము


"ప్రక్కింటి పద్మ ఒంటరిగా ఉండగా నిన్ను పిల్చింది సరే- ఆ తర్వాతేం జరిగిందో చెప్పు?" ఏ దేదో ఊహిస్తూ అడిగాడు కృష్ణ.

"ఆమె గట్టిగా కళ్ళు మూసుకొని నీ కేం కావాలో తీసుకో అంది. నేను వెంటనే రేడియో, వాచీ పట్టు కొచ్చేశానోచ్" ఆనందంగా చెప్పాడు శ్రీను.

పద్మశ్రీ

ఇన్‌స్పెక్టర్: ఇతన్ని ఎందుకు పట్టు కొచ్చావు?
కానిస్టేబుల్: సార్, స్కూటర్ లేకుండా హెల్మెట్ పెట్టుకొని తిరుగుతున్నాడు సార్, అందుకని.

శిరం వెంకటరామకృష్ణ




ఉంటుంది కదా. ఆయనని అడిగి తీసుకుంటాను. నీ నాలుగు వేలూ తీసుకుని వెళ్ళవ్ గానీ... నువు వెళ్ళకపోతే నా కెంత...సారీ.. నీ డబ్బు నువు తీసుకు వెళ్ళకపోతే నా కెంత చిరాకుగా వుంటుందో తెలుసా ?"

"తెలుసు. "

"అయితే ఇంకేం ? పోనీ.. నాన్నగారు వచ్చేవరకూ అయినా ఆగు ! నీకు రెండు వేలు మాత్రమే ఇప్పుడివ్వాలంటే నాకు విసుగ్గా ఉంటుంది? ఇంత కాలం పాటు ఉంచుకుని సగం మాత్రమే ఇస్తే బాగుండదు కదా, ఏమంటావ్ ?"

నేనేమంటాను - ఆ రెండు వేలయినా ఇవ్వమంటాను.

పొదలో ఉన్న రెండు పక్షులకంటే చేతిలో ఉన్న ఒక పక్షే ఎప్పుడూ మేలు. లాటరీ పద్ధతి ఉండదు చేతిలో ఉన్న పక్షితో.

ఉమ తన పిల్లలకు అలంకరణలు పూర్తి చేసి విసుక్కుంది. క్రెష్ సెంటర్లో దింపిరమ్మని వాళ్ళవెంట శేషగిరిని తరిమింది. పప్పులో పోపు వెయ్యాలనీ, సాంబార్‌కి ఇంకా కూరగాయలు తరగాలనీ అభ్యంతరం చెప్పాడు శేషగిరి.

"మీరలా అంటే నా కెంత విసుగ్గా వుంటుందో- స్కూటర్ నేర్చుకోవడం నాకు విసుగుకాబట్టే కదా ఆ డ్యూటీ మీకు వేశాను. " అంది.

పాపం జీవుడు నోరెత్తకుండా ఇంట్లోంచి బయటపడ్డాడు.

"మీ ఆయనను పిల్లల ఎదుటే తీసిపారేస్తే ఇక రేపు వాళ్ళు తండ్రినే కాదు... నిన్ను కూడా లెక్క చేయరు !" అన్నాను.

"కట్నం తీసుకోని మగాడికి అంతకంటె ఎక్కువ విలువ ఇవ్వలేను నేను. నీవు ఏమనుకుంటే అదే అనుకో ! కట్నం తీసుకోకపోవడమేమిటి విసుగ్గా !"

ఈసారి తెల్లబోయాను. ఏమిటంటోంది ఉమ? మహిళా విమోచనా పోరాట సంస్థలు వరకట్న వ్యతిరేక ఉద్యమాలు లేవదీస్తుంటే ఉమ ఆ ఏటికి ఎదురీదుతూందా ? ఏమైనప్పటికీ ఉమ విలక్షణమైన వ్యక్తి !

"కానే కాదు... ఈయన గొప్ప త్యాగపురుషుడిలాగా తనకు నేనే ముఖ్యమనీ, సంతలో పశువులాగా అమ్ముడుపోననీ ప్రగల్భాలు పలికారు. నాన్న గారికి కావలసింది అచ్చుగా ఇలాంటి డబ్బారాయుడే ! నా కెంత విసుగ్గా ఉంటుందో తెలుసా... తల్చుకుంటుంటే ఛీ..ఛీ... ఎన్నికలలో నిలబడటానికి ఎకరం పొలం అమ్మివేశారు. ఈయనే కట్నంగా తీసుకుని ఉంటే మా ఇద్దరికీ మిగిలిపోయేది కదా. ఈయన తీసుకోకపోబట్టే కదా, నాన్నగారు ఎకరం పొలం అమ్మేసి ఎన్నికల ముచ్చట తీర్చుకున్నారు !"

"తప్పుగా ఊహిస్తున్నావు ! ఇవ్వాలని ఉంటే ఆయనే శేషగిరిగారికి ఇచ్చేవారు కదా. శేషగిరిని తప్పుపట్టి ఏం ప్రయోజనం?"

"మగవాడివి కాబట్టి నువు కూడా ఆయననే సమర్థిస్తున్నావు !"

"...అమ్మాయీ..."

ఉలిక్కి పడ్డాను. భయపడ్డాను. అనుకున్నదంతా అయింది. తిరుమలరావుగారు రానే వచ్చాడు. వస్తూనే నన్ను గుర్తుపట్టినట్టు తలెగరేశాడు. వస్తూనే కాళ్ళు అయినా కడుక్కోకుండా "అమ్మాయీ. చిన్నమాట..." అన్నాడు.

ఆయన చిన్నమాట అంటే నాకు డబ్బు మాట అనే సంగతి తెలిసిపోయింది.

కూతురుతో బాటు వంటింట్లోకి వెళ్ళిపోయాడు.

"మీ చెల్లెలిని పురుటికి తీసుకు రావాలమ్మాయీ... రెండు వేలు కావాలి !" అన్నాడు తిరుమలరావు గారు.

"రెండు వేలా నాన్నగారూ... ఎందుకండీ.. అంత..విసుగ్గా... !"

"ఎంత కాదనుకున్నా నీ చెల్లెలేనమ్మా... అత్తవారింట మొదటి పురుడు ఎలా పోతాం చెప్పు... ఒక్క రెండు వేలు.. మక్తా డబ్బు అందాక చూచుకుందాం !"

నవ్వుకున్నాను. డబ్బు లేని స్థితిలో కూడా ఆయన రెండు వేలు ఖర్చు పెట్టి ప్రయివేట్ నర్సింగ్ హోమ్‌లో కూతురుకు పురుడు పోయగలడు ! ఆశావాది ! డబ్బు ఎక్కడ నయినా, ఎలాగయినా పుట్టించగలనని ఆయన ధీమా !

అలాంటి ధీమా ఉన్న ఆశావాదిని విసుక్కునే కూతురు నా రెండు వేల గురించి ఎలా అడగ్గలుగుతుంది ?

"నీ దగ్గరలేకపోతే నీ ఫ్రెండ్.. అదిగో అక్కడ కూర్చున్నాడు కదా, అతడి దగ్గరయినా తీసుకోవమ్మా !"

నాకు నవ్వాలో, ఏడవాలో తెలియలేదు.

ఉమ మాట్లాడకుండా నా కళ్ళ ఎదుటే రెండు వేలూ తీసింది. ఏమీ వ్యాఖ్యానించకుండా తండ్రి చేతుల్లో డబ్బు ఉంచి విసుక్కోకుండా ఇంటి పనిలో పడింది. ◆